**2018–19 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయములో**
**6 వతరగతిలో ప్రవేశానికై**
**జవహర్ నవోదయ ఎంపిక పరీక్ష తేదీ వివరములు;**

1. ఆంధ్రప్రదేశ్,అస్సాం,, అరుణాచల్ ప్రదేశ్(దిబాంగ్ లోయ, తవాంగ్ జిల్లా తప్పు), బీహార్, చత్తీస్‌ఘడ్, గోవా, గుజరాత్, హర్యాన, హిమాచల్ ప్రదేశ్, (చంబా, కిన్నూర్,మండి, సిర్మౌర్, కుల్లు, లాహౌల్ మరియు స్పిటి మరియు సిమ్లా జిల్లాలు తప్పు) జార్ఖండ్, కేరళ, కర్నాటక్,మధ్య ప్రదేశ్,మహారాష్ట్ర,మణిపూర్,ఒరిస్సా ,పంజాబ్,రాజస్థాన్,త్రిపుర,తెలంగాణ, ఉత్తర్ ప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్( డార్జిలింగ్ తప్పు) మరియు కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ మరియు నికోబార్,చండీఘర్,దాదర్ మరియు నాగర్ హవేలి ,డామన్ మరియు డయ్యూ , ఢిల్లీ,లక్షద్వీప్ మరియు పుదుచ్చేరిలలో......
**10 ఫిబ్రవరి 2018 శనివారము ఉదయము 11 గంటల 30 నిమిషములకు పరీక్ష నిర్వహించబడును.**
2. జమ్మూమరియు కాశ్మీరు(లేహ ,కార్గిల్ మరియు దోడాలో తప్పు) మేఘాలయ, మిజోరామ్, నాగాలాండ్,సిక్కిమ్,ఉత్తరాఖండ్ మరియు అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్ మరియు దిబాంగ్ లోయ జిల్లాలలో, హిమాచల్ ప్రదేశలోని చంబా,కుల్లు, మండి, సిర్మౌర్ జిల్లాలలో, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ లలో...
**8 ఏప్రిల్ 2018 ఆదివారము ఉదయము 11 గంటల 30 నిమిషములకు పరీక్ష నిర్వహించబడును.**
3. జమ్మూ కాశ్మీర్ లోని లేహ మరియు కార్గిల్ మరియు దోడా జిల్లాలలో మరియు హిమాచల్ ప్రదేశ లోని కిన్నూర్,సిమ్లామరియు లాహౌల్ మరియు స్పిటి జిల్లాలలో ......
**9 జూన్ 2018 శనివారము ఉదయము 11 గంటల 30 నిమిషములకు పరీక్ష నిర్వహించబడును.**

**ఎట్టి పరిస్థితులలోనైనా అభ్యర్థి రెండవసారి పరీక్ష రాయుటకు అనుమతించబడదు.**

నవోదయ విద్యాలయ సమితి
మానవ వనరుల మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తి గలసంస్థ
పాఠశాల విద్య మరియు సాక్షరతా విభాగము,భారత ప్రభుత్వము

జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష–2018

దేశవ్యాప్తముగా 626 జిల్లాలలో విస్తరించిన నాణ్యమైన విద్యను అందించే సహవిద్య,ఆవాసీయ పాఠశాలలైన జవహర్ నవోదయ విద్యాలయాలలో 2018–19 విద్యా సంవత్సరానికై 6 వ తరగతిలో ప్రవేశానికై ప్రకటన జారి చేయడమైనది.

2018–19 విద్యా సంవత్సరానికై 6 వతరగతిలో ప్రవేశానికై సువర్ణావకాశము

- నిర్ణీత ఎంపిక పరీక్షకు హాజరు అవుతున్న అభ్యర్థి తాను ప్రవేశము కోరే జవహర్ నవోదయ విద్యాలయ గల జిల్లాలో ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017–18 విద్యా సంవత్సరములో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 75% గ్రామీణ ప్రాంతపు సీట్లు కేటాయింపుకు సంబంధించిన రిజర్వేషన్ పొందాలంటే,గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో 3,4,5 తరగతులు చదవడము అవశ్యము.
- అభ్యర్థి 01–05–2005 మరియు 30–04–2009 మధ్య (రెండు దినములు కలుపుకొని) జన్మించిన వారై ఉండాలి.
- అభ్యర్థి ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశలలో 3 మరియు 4 తరగతులు చదివి ఉండాలి మరియు ఉత్తీర్ణులై ఉండాలి.
- అభ్యర్థి ప్రస్తుతము ప్రభుత్వ,ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతూ ఉండాలి.
- అభ్యర్థి ప్రతి తరగతిలో పూర్తి విద్యా సంవత్సరము చదివి ఉండాలి. యేజిల్లానుండి ప్రవేశము కోరుతున్నారో అదే జిల్లాలో 5 వతరగతి పూర్తి విద్యా సంవత్సరము చదివి ఉండాలి.

లభించు సదుపాయములు

- బాలబాలికలకు ప్రత్యేక వసతి గృహములు
- అర్హులైన మరియు అనుభవజ్ఞులైన సిబ్బంది
- విద్యలో సమాచార సాంకేతికత
- సమగ్ర వ్యక్తిత్వ వికాసానికై సహవిద్యా కార్యక్రమములు,ఆటలు మరియు క్రీడలు , యోగాలలో తగినంత అవకాశాలు కల్పించడము
- వసతి,భోజనము,పాఠ్యపుస్తకాలు,ఏకరూపదుస్తులు,స్టేషనరీ ఉచితముగా ఇవ్వబడును.
- స్మార్ట్ క్లాస్ మరియు1:8 కంప్యూటర్ విద్యార్థి నిష్పత్తి
- కామన్ సర్వీస్ సెంటర్ లలో దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయుటకు చివరి తేది: 25–11–17.

## నామమాత్రపు రుసుము చెల్లింపు

తొమ్మిది నుండి పన్నెండవ తరగతుల విద్యార్థులనుండి నెలకు రూ.600 చొప్పున రుసుము స్వీకరించబడును. చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అలవెన్స్ పొందే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు మాత్రము నెలకు రూ.1500 చెల్లించాల్సి ఉంటుంది. అయితే షెడ్యూల్ కులాలు/షెడ్యూల్ తెగలు,బాలికలు, దివ్యాంగులు మరియు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుండి వచ్చే పిల్లలకు ఈ ఫీజు చెల్లింపు నుండి మినహాయింపు కలదు.

**ఎంపిక పరీక్ష స్వభావము**

50% మేధా శక్తి, 25% గణితము, 25% భాషకు చెందిన 100 మార్కులు గల రెండు గంటల నిడివి గల లక్ష్యాత్మక (లఘు జవాబుల రకము) పరీక్ష. జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 21 భారతీయ భాషలలో ఉంటుంది. వివరాలకు www.nvshq.org ని సంప్రదించగలరు.

**దరఖాస్తు చేయుట ఎలా?**

అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు తాము యే పాఠశాలలో చదువుచున్నారో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుని నుండి పూర్తిగా నింప బడిన ధృవీకరణ పత్రాన్ని స్వీకరించి తమ తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో పాటుగా తమకు సమీపములో గల కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్ళాలి. ఈ ధృవీకరణ పత్రము యొక్క నమూనాను సమితి వెబ్‌సైట్ అయిన www.nvshq.org నుండి పొంద వచ్చును.

భారత ప్రభుత్వ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ యొక్క కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష–2018 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడతాయి.

కామన్ సర్వీస్ సెంటర్ లు దేశవ్యాప్తముగా దాదాపుగా ప్రతి గ్రామాన్ని కలుపుకుంటూ 260000 దాకా విస్తరించి ఉన్నాయి.

నవోదయ విద్యాలయ సమితి కామన్ సర్వీస్ సెంటర్ లచే కుదుర్చుకున్న ఒప్పందము ప్రకారము ,అభ్యర్థి యొక్క దరఖాస్తును అప్ లోడ్ చేయుటకు తల్లిదండ్రులు/అభ్యర్థులు కామన్ సర్వీస్ సెంటర్ కు సేవా ఖర్చులకై రూ.35 చెల్లించాల్సి ఉంటుంది. అదే విధముగా ప్రవేశ పత్రము డౌన్ లోడ్ చేయుటకు రూ.10 చెల్లించాల్సి ఉంటుంది.

## ప్రధాన లక్షణములుమరియుసాధించిన కార్యములు

- గ్రామీణ ప్రతిభావంతమైన 6 నుండి 12 వతరగతి వరకే విద్యార్థులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉన్నత ప్రమాణములతో కూడిన ఆధునాతన విద్యను అందించుట
- ఉత్తమ సాంస్కృతిక మరియు సౌందర్య విలువలను, పర్యావరణ స్పృహను మరియు మూల్యాలను మరియు ప్రాంతీయ,జాతీయ,అంతర్జాతీయ భావంలో సామర్థ్యమును పెంపొందించుట.
- జిల్లాలో జవహర్ నవోదయవిద్యాలయమును ఉన్నత విద్యా కేంద్రముగా తీర్చిదిద్ది అనుభవాలను పంచుకొనుట ద్వారా పాఠశాల విద్య యొక్క నాణ్యతా ప్రమాణాలను పెరుగు పరుచుట.
- జాతీయ సమైక్యతా,సాహస కృత్యాల స్ఫూర్తి, సామాజిక జీవనము, జీవన నైపుణ్యాలు, ఉద్యోగ్య సమన్వయము మరియు సామాజిక సర్దుబాట్లను పెంపొందించుట
- నవోదయ విద్యాలయ సమితి 2016–17 విద్యా సంవత్సరములో సి.బి .ఎస్.ఈ పరీక్షలలో పది మరియు పన్నెండవ తరగతులలో అత్యున్నత ఉత్తీర్ణతా శాతమును సాధించింది.
- పది మరియు పన్నెండవ తరగతుల ఫలితాలు నాణ్యతలో ఉత్తమ స్థిరాత్వాన్ని కలిగి ఉన్నాయి.
- కంప్యూటర్ విద్యా కార్యక్రమాలు మరియు స్మార్ట్ క్లాస్ సౌకర్యము కలదు.
- జె ఇ ఇ (అడ్వాన్స్ డ్ )- **JEE (Advanced)-2017** పరీక్షలో **1176** విద్యార్థులు అర్హత పొందగా ,ఎన్ ఈ ఈ టీ - **NEET-2017** పరీక్షలో **11875** విద్యార్థులు అర్హత పొం దారు
- 2017-18 లో పన్నెండవ తరగతి తరువాత 4గురు ఉత్తమ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రవేశాలు.
- ఎన్ సి సి,స్కౌట్స్ మరియు గైడ్స్ మరియు ఎన్ ఎస్ ఎస్
- ఆరోగ్యకరమైన విద్యా వాతావరణము
- ఆటలు మరియు క్రీడలు మరియు యోగా
- మైగ్రేషన్ విధానము
- సంస్కృతి ఆదాన ప్రదానము

### రిజర్వేషన్లు

- గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కనీసము 75% సీట్లు కేటాయించబడును.
- షెడ్యూల్ కులాలకు కనిష్ఠంగా కనీసంగా 15% ,షెడ్యూల్ తెగలకు 7.5%
- బాలికలకు 33%
- దివ్యాంగులైన పిల్లలకు 3%.